క్లుప్తంగా

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

గండేడ్: గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వెన్నాచేడ్ సర్పంచ్ పుల్లారెడ్డి, ఆశిరెడ్డిపల్లి సర్పంచ్ గోపాల్ అన్నారు. బుధవారం మండలంలోని ఆశిరెడ్డిపల్లి, వెన్నాచేడ్‌లో సీసీ రోడ్ల పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, రాములు, దశరథ్, శరణప్ప తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేసిన మంత్రి

అడ్డాకుల: మండలంలోని బలీదుపల్లికి చెందిన ఎర్రంశెట్టి సురేష్ కుమార్తె సహస్ర వైద్య ఖర్చుల కోసం సీఎం సహాయనిధి ద్వారా రూ.50వేలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన ఉత్తర్వును మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో సురేష్‌కు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి, భీంరెడ్డి, శ్రీధర్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

మినుముల సాగుతో నేల సారవంతం

మహమ్మదాబాద్: తొలకరి వర్షాలు కురిసిన సమయంలో మొదట మినుములను సాగు చేస్తే రైతుకు ఆదాయంతో పాటు నేల ఎంతో సారవంతంగా మారుతుందని గాధిర్యాల్ సర్పంచ్ వెంకట్రాంరెడ్డి తెలిపారు. బుధవారం గ్రామంలో వ్యవసాయాధికారులు రైతులకు ఉచితంగా ఒక్కొక్కరికి 4కిలోల చొప్పున విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఈఓ మౌనిక, ఉపసర్పంచ్ రామకృష్ణ, రైతులు ఉన్నారు.

తైబజార్ వేలం వాయిదా



మిడ్జిల్: మండల కేంద్రంలోని పశువులు, కూరగాయల సంతకు బుధవారం ఉదయం పంచాయతీ వద్ద తైబజారు వేలం పాట నిర్వహిస్తుండగా, ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో వేలాన్ని ఏప్రిల్ 8వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు కార్యదర్శి సాయన్న తెలిపారు. పోలీసులు వచ్చి ఇరువర్గాల వారిని పంపించారు. అనంతరం ఇరువురు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

చిన్నచింతకుంట: సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్‌ఐ సదాతుల్లా విద్యార్థులకు సూచించారు. బుధవారం మండలంలోని అప్పంపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. సెల్‌ఫోన్‌లో అపరిచితులు పంపించే సందేశాలకు స్పందించవద్దని, అలాగే ఓటీపీలు చెప్పవద్దని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు వివరించాలన్నారు.

మత్స్య పారిశ్రామిక సంఘం ఎంపిక

హన్వాడ: మండలంలోని కొనగట్టుపల్లి మత్స్య పారిశ్రామిక సంఘం కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షకార్యదర్శులుగా సంజీవ్‌కుమార్, బాలగోపి, ఉపాధ్యక్షుడిగా రాములు, సభ్యులుగా దామోదర్, నాగరాజు, చెన్నయ్య, వెంకటయ్య, సత్యనారాయణలను ఎన్నుకున్నారు. ఎన్నికైన సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారి రాజు, ఎదాయత్ తదితరులు పాల్గొన్నారు.

ధ్రువపత్రాల ప్రదానం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక కుర్విని శెట్టికాలనీలోని అక్షర హైస్కూల్‌లో బుధవారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీ-ప్రైమరీ విద్యను పూర్తి చేసిన విద్యార్థులకు ఎంఈఓ జయశ్రీ ధ్రువపత్రాలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ నరసింహరాజు, ప్రిన్సిపాల్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

రాజాపూర్: మండల కేంద్రానికి చెందిన యువతి అదృశ్యమైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన మమత బీఈడీ పూర్తి చేసి ఇంటి వద్దనే ఉంటుంది. మంగళవారం తల్లి మల్లమ్మ బంధువుల ఇంటికి వెళ్లింది. తండ్రి జంగయ్య కూలీ పనులకు వెళ్లి, సాయంత్రం ఇంటికి వచ్చి చూసే సరికి ఇంటికి తాళం వేసి ఉంది. దీంతో తండ్రి యువతి కోసం వెతికినా ఆచూకి లభించలేదు. తన భార్య మల్లమ్మకు సమాచారం ఇచ్చాడు. ఆచూకీ లభించకపోవడంతో తల్లిదండ్రులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు.

రిలేదీక్షలకు విద్యార్థుల మద్దతు

కోయిల్‌కొండ: మండల సాధన సమితి ఆధ్వర్యంలో గార్లపహాడ్‌లో గేటు వద్ద ఏర్పాటు చేసిన రిలేదీక్షలో లింగుపల్లి, చంద్రాస్‌పల్లి చెందిన కళాశాల విద్యార్థులు మద్దతు పలికారు. గార్లపహాడ్‌ను మండలంగా ప్రకటించాల్సిందేనన్నారు. 65వ రోజులుగా రిలే దీక్షలు కొనసాగిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని మండల జేఏసీ కోకన్వీనర్ వెంకట్రామిరెడ్డి అన్నారు.

అర్హులకే డబుల్ బెడ్రూం ఇళ్లు



కావేరమ్మపేటలో కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్ల టౌన్: నిజమైన పేదలకే డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయిస్తామని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో నిర్మించిన 120 డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీ కోసం లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు బుధవారం 1, 2, 11వ వార్డుల్లో పర్యటించారు. మూడు వార్డుల్లో ప్రతి ఇంటిని సందర్శించి దరఖాస్తుదారులను కలుసుకున్నారు. వారిదార్థిక స్థితిగతులతోపాటు ఇళ్ల గురించి తెలుసుకున్నారు. అర్హులైన వారిని గుర్తించి వారి పేర్లు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ లక్ష్మీనారాయణను ఆదేశించారు. ఇళ్లు ఇప్పిస్తానని డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకురావాలని, వారిని నమ్మొద్దన్నారు. ఇంటి స్థలం ఉన్న వారికి నిర్మాణం కోసం రూ.3లక్షల పథకానికి ఎంపిక చేస్తామని హామీ ఇచ్చారు. వారి పేర్లను నమోదు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట చైర్‌పర్సన్ లక్ష్మి, కమిషనర్ మహమూద్‌షేక్, కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

కేసీఆర్ సారథ్యంలోనే రాష్ట్ర అభివృద్ధి



మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ రూరల్: సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం బీఆర్‌ఎస్ మహబూబ్‌నగర్ రూరల్ మండలం ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 24 గంటల ఉచిత కరెంట్, స్వచ్ఛమైన మంచినీరు, రైతుబంధు, కల్యాణలక్ష్మి పథకాలను అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం రైతుకు అండగా నిలుస్తుందని తెలిపారు. మండలంలో కొత్తగా 6 పంచాయతీలను ఇచ్చామని అన్నారు. మన్యంకొండ పెద్ద దేవాలయంగా అభివృద్ధి చేస్తున్నామని, వచ్చే సంవత్సరం నాటికి దేవాలయంలో వైభవంగా తీర్చిదిద్దబోతున్నామని అన్నారు. సమ్మేళనంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటేశ్వరమ్మ, ఎంపీపీ సుధాశ్రీ, వైస్ ఎంపీపీ అనిత, సింగిల్‌విండో చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మితో కొండంత భరోసా

పేదింటి ఆడబిడ్డల పెళ్లికి కల్యాణలక్ష్మి పథకం కొండంత భరోసానిస్తుందని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం బండమీదిపల్లి సమీపంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో మండలానికి చెందిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకంలో భాగంగా 66 మంది లబ్ధిదారులకు రూ.66,7,656 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): పట్టణంలోని 34వ వార్డుకు చెందిన పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. బుధవారం స్థానిక బీఆర్‌ఎస్ కార్యాలయంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నర్సింహులు, ఇతర నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు మండలంలోని కోటకదిరకు చెందిన రాందాస్‌కు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.లక్ష సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేశారు.

ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వం

స్టేషన్ మహబూబ్‌నగర్: దేశంలో ప్రజాస్వామ్యాన్ని బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు సాయిబాబా విమర్శించారు. రాహుల్‌గాంధీని పార్లమెంట్ సభ్యుడిగా అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మౌన ప్రదర్శన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవస్థలను భ్రష్టుపట్టిస్తున్నదని అన్నారు. రాహుల్‌గాంధీపై అనర్హత వేయడం ఇది ముమ్మాటికి నియంత పాలనకు నిదర్శనమని దుయ్యబట్టారు. నిరసనలో నాగరాజు, మల్లేష్, రామాంజనేయులు, ఫహీం, అష్బు, శ్రీనివాసులు, రాములు, కాన్షీరాం, అంతయ్య, జగదీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో మౌన ప్రదర్శన నిర్వహిస్తున్న నాయకులు

దోషులను శిక్షించడంలో విఫలం

అడ్డాకుల: టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీలో దోషులను శిక్షించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేవైఎం నాయకులు ఆరోపించారు. మూసాపేట మండలం వేముల స్టేజీ వద్ద బుధవారం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. పేపర్ లీక్‌లో మంత్రులు, ఇతర అధికారుల పాత్రను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. విష్ణు, ప్రవీణ్‌చారి, హరీష్, లక్ష్మణ్, మహేష్, రోహిత్‌నాయుడు, చెన్నయ్య, ప్రసాద్, శేఖర్ ఉన్నారు.

స్వచ్ఛత మహోత్సవ ర్యాలీ

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్వచ్ఛత మహోత్సవంలో భాగంగా బుధవారం 'స్వచ్ఛ మషాల్ మార్చ్' ర్యాలీని కలెక్టర్ రవినాయక్ స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రారంభించారు. అంతకుముందు మెప్మా కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఈ ర్యాలీ కొత్త బస్టాండ్ సమీపంలోని ఎక్స్‌పో ప్లాజా వరకు కొనసాగింది. అక్కడ ఏర్పాటు చేసిన కంపోస్ట్ విక్రయ, వేస్ట్ టూ వెల్త్ ప్రదర్శన, ఫుడ్ స్టాల్స్‌ను పరిశీలించారు. ఇందులో మున్సిపల్ సిబ్బంది వానపాముల ద్వారా తయారు చేసిన కంపోస్ట్ ప్యాకెట్లను ప్రజలకు విక్రయించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సీతారామారావు, మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, వైస్ చైర్మన్ గణేష్ కుమార్, ముడా చైర్మన్ గంజి వెంకన్న, ఏఎంసీ శంకర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



కంపోస్ట్ ఎరువు పంపిణీ చేస్తున్న సిబ్బంది

కల్యాణానికి ఆలయాల ముస్తాబు

గండేడ్: శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని వెన్నాచేడ్ బండమీది రామస్వామి దేవాలయం వద్ద బుధవారం శకటోత్సవం నిర్వహించారు. అంతకుముందు దేవాలయం వద్ద నుంచి ఉత్సవమూర్తులను పల్లకీలో రామస్వామి దేవాలయం వద్దకు తీసుకెళ్లారు. గురువారం 10:30 గంటలకు కల్యాణోత్సవం, రాత్రికి రథోత్సవం ఉంటుందని సర్పంచ్ పుల్లారెడ్డి తెలిపారు. శుక్రవారం నందికోళ సేవ, అగ్నిగుండం ఉంటుందని తెలిపారు.

రాజాపూర్: శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణం నిర్వహించేందుకు బుధవారం మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ఆంజనేయస్వామి, సీతారామాంజనేయస్వామి ఆలయాలను భక్తులు అలంకరించి, కల్యాణం నిర్వహించేందుకు పచ్చటి పందిళ్లను వేసి మామిడి తోరణాలతో అలంకరించారు.



రాయపల్లిలో విద్యుద్దీపాల అలంకరణలో ఆంజనేయస్వామి ఆలయం

మహమ్మదాబాద్: శ్రీరామనవమిని పురస్కరించుకుని గాధిర్యాల్ రామానంద ఆశ్రమం, రామాలయాల్లో ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం ఉదయం ప్రత్యేక పూజలు మధ్యాహ్నం 12గంటలకు కల్యాణోత్సవం, రామకోటి, సాయంత్రం శకటోత్సవం ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

నర్సరీలను కాపాడుకోవాలి

మహమ్మదాబాద్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మొక్కల పెంపకంలో భాగంగా నర్సరీలను తప్పకుండా కాపాడుకోవాలని ఎంపీడీఓ రూపేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మండలంలోని ఆముదాలగడ్డ, గాధిర్యాల్, గువ్వోనికుంటతండా, చౌదర్‌పల్లి, మంగంపేట్‌లోని నర్సరీలను పరిశీలించారు. గ్రామాల్లో డంపింగ్‌యార్డుల వినియోగం, సెగ్రిగేషన్ షెడ్ల వినియోగం ఉపాధికూలీ పనిచేసే పద్ధతులు తదితర అంశాలను చూశారు. ఆయన వెంట సర్పంచ్‌లు వెంకట్రాంరెడ్డి, రమేష్, శ్రీను, వెంకటమ్మ, ఏపీఓ హరిశ్చంద్రుడు, కార్యదర్శులు ఉన్నారు.



నర్సరీను పరిశీలిస్తున్న ఎంపీడీఓ, సిబ్బంది

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

హన్వాడ: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని బుద్దారంలో నాయకులు పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ బీఆర్‌ఎస్‌ను ఆదరించి విజయాన్ని అందివ్వాలని ప్రజలకు కోరారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

హన్వాడ: మండలంలోని మునిమోక్షం శివారులోని కోయిల్‌సాగర్‌కు వెళ్లే వాగు నుంచి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు బుధవారం తెల్లవారుజామున పట్టుకున్నారు. గ్రామానికి చెందిన నర్సింహులుపై కేసు నమోదు చేసి ఇసుకను సీజ్ చేసినట్లు ఎస్‌ఐ రవినాయక్ పేర్కొన్నారు.

లంబాడీల హక్కుల కోసం పోరాడుదాం

నవాబుపేట: లంబాడ హక్కుల కోసం పోరాడాలని నంగారాభేరి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గణేష్‌నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో జిల్లా కమిటీని ఎంపిక చేశారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా సర్పంచ్ శంకర్‌నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లాలో అన్ని మండలాల కమిటీలు సైతం ఏర్పాటు కాబోతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో రవినాయక్, లక్ష్మణ్, వెంకటేష్ నాయక్, తిర్పతయ్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అశోకచక్రవర్తి జయంతి



స్టేషన్ మహబూబ్‌నగర్: బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో అశోక చక్రవర్తి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక చక్రవర్తి చిత్రపటానికి పూలమాలలు వేశారు. సొసైటీ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. అశోక చక్రవర్తి కళింగ యుద్ధం తర్వాత బౌద్ధ ధర్మాన్ని స్వీకరించి శాంతి, సమానత్వం కోసం కృషి చేసినట్లు తెలిపారు. అశోకుని పాలన స్వర్ణయుగంగా ప్రపంచవ్యాప్తంగా కీర్తిప్రతిష్టలు అందుకున్నదన్నారు. కార్యక్రమంలో నాగయ్య, గోపాలకృష్ణ, రామలింగం, రవికిరణ్, సురేష్ కుమార్, వెంకట్రాములు, పాండు, శివయాదవ్ పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని పాతపాలమూరు జై భీమ్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వన్‌టౌన్ ఎస్‌ఐ జగన్నాథం, రమేష్, నాగయ్య, సింగిరెడ్డి పరమేశ్వర్, రాములు, సత్యం యాదవ్ పాల్గొన్నారు.

కార్యాలయాల్లో శుభ్రత ముఖ్యం



జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): ప్రభుత్వ కార్యాలయాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ రవినాయక్ అన్నారు. బుధవారం స్థానిక ఇరిగేషన్ కార్యాలయ ఆవరణలో ఉన్న భూగర్భ జలశాఖ, పే అండ్ అకౌంట్స్, దేవాదాయ శాఖలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా కార్యాలయాల్లో ఉన్న సిబ్బందికి కేటాయించిన గదులు, ఆవరణలో పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. ఆయన వెంట అడిషనల్ కలెక్టర్ సీతారామారావు, భూగర్భ జల శాఖ డీడీ రాజేందర్ ఉన్నారు.

కఠినంగా శిక్షించాలి

దేవరకద్ర: కోయిల్‌కొండ మండలం వింజమూర్‌లో మంగళవారం రాత్రి అంబేద్కర్ విగ్రహాన్ని పెట్రోల్ పోసి నిప్పు పెట్టినందుకు నిరసనగా బుధవారం మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన దుండగులకు కఠినంగా శిక్షించాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు డిమాండ్ చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు, రాజు, బాలు, చెన్నప్ప, చంద్రశేఖర్, గడ్డమీదిరాజు, కృష్ణయ్య, బంగిరాజు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటికే కల్యాణ తలంబ్రాలు

జడ్చర్ల టౌన్: భద్రాచలంలో నిర్వహించే సీతారాముల కల్యాణోత్సవం తలంబ్రాలను ఇంటికే అందిస్తామని వనపర్తి తపాల సూపరింటెండెంట్ దేవిరెడ్డి సిద్ధార్థ తెలిపారు. బుధవారం బాదేపల్లి ప్రధాన పోస్టాఫీస్‌లో సిబ్బందితో సమీక్షించారు. రూ.150 చెల్లిస్తే తలంబ్రాలను ఇంటికి అందిస్తామన్నారు. ఈ అవకాశం ఈ నెల 31 వరకు అందుబాటులో ఉందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తపాల పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన సిబ్బందికి సూచించారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శన



కోయిల్‌కొండ: మండలంలోని శ్వేతావిద్యామందిర్ పాఠశాలలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను చూపరులను ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్ నరేందర్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే భవిష్యత్‌లో ఉన్నత స్థానానికి చేరుకుంటారన్నారు.

సర్పంచ్, కార్యదర్శిని దూషించిన వ్యక్తిపై కేసు

మహమ్మదాబాద్: సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిని దూషించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ సైదయ్య తెలిపారు. మండల కేంద్రానికి చెందిన పసుపుల రాజు నక్షలో ఉన్న ప్రకారం పాత రోడ్డు స్థలంలో ఇంటి నిర్మాణం చేపడుతున్నాడు. అందుకు సర్పంచ్ పార్వతమ్మ, కార్యదర్శి రాఘవేందర్ ఆయనకు నోటీసును అందించారు. ఎలాంటి అనుమతి లేకుండా నిర్మాణం చేస్తున్నావని, అధికారుల అనుమతులు తీసుకున్నాకే నిర్మాణం చేయాలని సూచించారు. అందుకు ఆయన స్పందించక మళ్లీ మూడు మార్లు నోటీసులను అందించారు. ఈనెల 27న సర్పంచ్, కార్యదర్శి వెళ్లి ఇంటి పనులను నిలిపివేయాలని తెలిపారు. అందుకు కోపోద్రిక్తుడైన రాజు వారి ఇరువురిపై వ్యక్తిగత దూషణకు దిగాడు. ఈ మేరకు సర్పంచ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

విద్యార్థులు బాగా చదవాలి



భూత్పూర్: పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు బాగా చదివి రాయాలని వైఎస్సార్ టీపీ జిల్లా అధ్యక్షుడు మందడి సరోజ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొత్తమొల్గర, ఎల్కిచర్లలో 70 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను ఆయన పంపిణీ చేశారు.

చిన్నచింతకుంట: విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు మందడి సరోజ్‌రెడ్డి అన్నారు. బుధవారం అప్పంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందజేశారు.

అధికారుల పనితీరు మార్చుకోవాలి

మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధుల ఆగ్రహం

నవాబుపేట: అధికారుల పనితీరు మార్చుకోవాలని, లేదంటే వచ్చే సర్వసభ్య సమావేశం నాటికి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఎంపీపీ అనంతయ్య, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నర్సింహులు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో వారు పాల్గొని సమస్యలపై ఆరాతీశారు. ప్రభుత్వం అనేక రకాల పథకాలు తీసుకువచ్చి పల్లెలను అభివృద్ధి చేస్తుంటే, అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలకు ఇబ్బందులు వస్తున్నాయని సర్పంచ్‌లు గోపాల్, శ్రీలతరెడ్డి, వెంకటేష్ తెలిపారు. ఉపాధి పనులకు తమకు సరైన సమాచారం రాకపోవటంతో చాలా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. దేపల్లి, పోమాల్, లోకిరేవులో మిషన్ భగీరథ నల్లాలు బిగించలేదని, అధికారులు నెలల తరబడి పనులు నిలిపివేయటంతో గ్రామాల్లో నీరు అందడం లేదని సర్పంచ్‌లు ఆరోపించారు. ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. మండలంలో ముడా పథకంలో భాగంగా తీసుకున్న గ్రామాలకు మంచి రోజులు రానున్నాయని త్వరలోనే ప్రత్యేక నిధులతో అభివృద్ధిలోకి వస్తాయని వివరించారు. అలాగే పంచాయతీ భవనాలు మంజూరై ఏడాది గడుస్తున్నా నిర్మించకుండా ఉన్న సర్పంచ్‌లు వెంటనే పనులు మొదలు పెట్టాలని సూచించారు. సమావేశంలో కోఆప్షన్ మెంబర్ తాహేర్, రైతుబంధు చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, ముడా డైరెక్టర్ చెన్నయ్య, తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

సహకార సేవలు వినియోగించుకోండి



మాట్లాడుతున్న విండో అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి

అడ్డాకుల: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సింగిల్‌విండో అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని సహకార సంఘం భవనంలో బుధవారం నిర్వహించిన మహాజన సభలో ఆయన మాట్లాడారు. సంఘం ద్వారా అందించే రుణాలను రైతులు పంటల సాగుకు వినియోగించుకుని ఆర్థికంగా వృద్ధిలోకి రావాలన్నారు. సంఘంలో దీర్ఘకాలిక రుణాలు తీసుకుని బకాయి పడిన రైతులు ఓటీఎస్ పథకం కింద చెల్లించాలని సూచించారు. పంటల సాగుకు సాధారణ రుణాలతో పాటు బంగారు తాకట్టు రుణాలను అందిస్తున్నామని తెలిపారు. కొత్త రుణాలు కావాల్సిన రైతులు తమ కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఈఓ వెంకటయ్యగౌడ్, డైరెక్టర్లు చంద్రశేఖర్, కృష్ణయ్య, పులిందర్, మణెమ్మ, రాజవర్ధన్‌రెడ్డి, బుచ్చన్నగౌడ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ANDHRA PRADESH STATE FINANCIAL CORPORATION
(Incorporated under the State Financial Corporation Act. LXIII of 1951)
MAHABOOBNAGAR BRANCH, Vijayavandana Towers, Opp: Maruthi Showroom, Metugadda, Mahaboobnagar 509 002 Phone: 9949358509

PUBLIC NOTICE

This is to inform to the Public at large that our Corporation yet to be sanction a Term Loan of **Rs.50.00 Lakhs** to **DR.N.RANJITH KUMAR, C/o M/S.UDAYA CHILDREN'S HOSPITAL & DENTAL CARE.**, Rep by it's sole Prop: **DR.N. RANJITH KUMAR**, situated at Opp: Susrutha Peoples Hospital Lane, New Town, Mahabubnagar District, under "Practicing Doctors Scheme". The following properties is propose to offer as Collateral Security for the above Loan:

COLLATERAL SECURITY PROPERTY:-

PROPERTY BELONGING SMT N THIRUPATAMMA:

Freehold interest in Residential House bearing No.7-2-9/D in Plot No. 47 in Sy No.171, Ward No. 7, in Block No.2, total admeasuring 200 Sq.Yds., situated at Newprem Nagar, Mahabubnagar Town & District and bounded by **North:** Vendors Plot, **South:** Plot No. 45, **East:** Plot No.52 and **West:** 25' wide Road, together with buildings constructed / to be constructed thereon, and acquired through Regd. Sale Deed No. 1459/1990, dated 02.07.1990 from Sri Ganji Venkataiah duly registered at SRO Mahabubnagar.

The above properties offered as Collateral Security to Andhra Pradesh State Financial Corporation for the loan yet to be sanction to **DR.N.RANJITH KUMAR, C/o: M/S. UDAYA CHILDREN'S HOSPITAL & DENTAL CARE.**, Rep. by it's sole Prop: **DR.N. RANJITH KUMAR**, situated at Opp: Susrutha Peoples Hospital Lane, New Town, Mahabubnagar District, and the firm has deposited the Original title deeds along with link documents pertaining to the above said loan and the firm is creating Equitable Mortgage in favour of Andhra Pradesh State Financial Corporation by way of Memorandum of Deposit of the deeds.

Therefore, the general public are hereby informed not to enter into any contract or any sort of agreement with the above individual in respect of above properties. If any person/ Financial Institution/Bank have any objections of whatsoever for the proposed equitable mortgage, please inform the Undersigned in writing with documentary proof in support of your contentions within One Week from today, otherwise Corporation will proceed with equitable mortgage of the properties and thereafter no objection shall be entertained to whatsoever manner after the above stipulated time.

Date: 29.03.2023
Place: Mahaboobnagar

Sd/- SENIOR BRANCH MANAGER
A.P. State Financial Corporation
Vijayavandana Towers, Opp: Maruthi Showroom,
Metugadda, Mahaboobnagar 509 002.
Phone: 08542-242905, Cell No. 9949358509